ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 07.05.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈనెల 10వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటన సందర్భంగా పీఎంఓ అధికారి, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఐజీ మెహతా ఆధ్వర్యంలో ఏర్పాట్లపై ఈ రోజు సమీక్ష నిర్వహించారు.
2. రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సొంత ఇల్లును సమకూర్చడం, భూ యాజమానులకు తమ భూమి పై స్పష్టమైన హక్కులను కల్పించడమే ప్రభుత్వం లక్ష్యమని రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.
3. రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు అందిస్తున్న 5 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల పరిమితిని ఇకపై 10 లక్షల రూపాయలకు పెంచుతున్నట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రకటించారు.
4. రాష్ట్రంలో దివ్యాంగులకు అండగా ఉంటామని, వారికి సేవ చేయడం మహా భాగ్యమని, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.

-------------------------------------

**పీఎం టూర్ సమీక్ష**

ఈనెల 10వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటన సందర్భంగా పీఎంఓ అధికారి, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఐజీ మెహతా ఈ రోజు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బేగంపేట ఎయిర్ పోర్టు, హెచ్ఐసీసీ తదితర ప్రదేశాలను పరిశీలించారు. పటిష్ట పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, మళ్లింపు, వైద్య సదుపాయాలు, వివిధ శాఖ సమన్వయం తదితర అంశాలపై అధికారులకు మెహతా సూచనలు చేశారు. ప్రధానమంత్రి ఆదివారం మధ్యాహ్నం బేగంపేట

ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. ఈ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, పూర్తయిన ప్రాజెక్టులను జాతికి అంకితం చేయనున్నారు.

**ఎంఎస్ఎం**

--------------------------------

**పొంగులేటి**

రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సొంత ఇల్లును సమకూర్చడం, భూ యాజమానులకు తమ భూమి పై స్పష్టమైన హక్కులను కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఇల్లు, భూమి ప్రతి కుటుంబానికి ఆత్మగౌరవానికి ప్రతీకని పేదవాడికి భద్రమైన భవిష్యత్తు కల్పించడమే ప్రభుత్వ సంకల్పం అని మంత్రి పేర్కొన్నారు. పేదల జీవితాల్లో గౌరవప్రదమైన మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అనే మహత్తర కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. దాదాపు 4 లక్షల ఇళ్లను మంజూరు చేసి, రాష్ట్రవ్యాప్తంగా గృహ విప్లవానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. హౌసింగ్, రెవెన్యూ అంశాలపై జిల్లాల వారీగా ప్రజా ప్రతినిధులతో జరుపుతున్న సమీక్షలో భాగంగా ఈరోజు ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.

**డెస్క్**

--------------------------------

**సీతక్క**

మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు అర్హత గల మహిళా సంఘాలకు అందిస్తున్న 5 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల పరిమితిని ఇకపై 10 లక్షల రూపాయలకు పెంచుతున్నట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రకటించారు. మహిళా సంఘాలు తీసుకునే 10 లక్షల వరకు బ్యాంకు రుణాలకు సంబంధించిన వడ్డీ మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు.

హైదరాబాద్ లోని జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో నిర్వహించిన మహిళా స్వయం సహాయక బృందాల వార్షిక రుణ ప్రణాళిక 2026-27 ఆవిష్కరణ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై... వార్షిక బ్యాంకు రుణ ప్రణాళికను ఆవిష్కరించారు.

**డెస్క్**

**-------------------------------**

**బండి సంజయ్**

దివ్యాంగులకు అండగా ఉంటామని వారికి సేవ చేయడం మహా భాగ్యమని, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేసిన అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ.....

**బైట్ – బండి సంజయ్**

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

**------------------------------------**

**జూపల్లి**

తెలంగాణ సాంస్కృతిక సారథి వార్షిక ప్రగతి నివేదిక పుస్తకాన్ని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈరోజు సచివాలయంలో సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ డాక్టర్ జీవీ వెన్నెల గద్దర్ తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రజాపాలనలో సాంస్కృతిక సారధిని కూడా ప్రగతి వైపు నడిపించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రభుత్వం కళాకారులకు వేతనాలు పెంచడంతో పాటు.. దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న బదిలీలను చేపట్టినట్లు వెల్లడించారు.

**డెస్క్**

**-----------------------------**

**తుమ్మల నాగేశ్వరరావు**

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 25 లక్షల మంది రైతులకు 2 లక్షల రూపాయల చొప్పున రుణ మాఫీ చేశామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈరోజు హనుమకొండలో రాష్ట్రస్థాయి మెగా రైతు మేళాలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ.....

**బైట్ - మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**పీటీసీ - వరంగల్**

-----------------------------------

**వాకథాన్**

ప్రజా ప్రసార సేవలో ఆకాశవాణి 90 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ఆధ్వర్యంలో రేపు ఉదయం వాకథాన్ కార్యక్రమం జరగనుంది. 1936 జూన్ 8 న భారత దేశంలో ప్రసార ప్రస్థానం మొదలు పెట్టిన ఆకాశవాణి.. ఈ యేడాది జూన్ 8 నాటికి 90 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ వేడుకల్లో భాగంగా దేశవ్యాప్తంగా పలు ఆకాశవాణి కేంద్రాలు మే 8 వ తేదీన ఒకే సమయానికి వాకథాన్ నిర్వహిస్తున్నాయి. ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం నిర్వహిస్తున్న వాకథాన్ లో తెలంగాణా రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ముఖ్య అతిధిగా పాల్గొంటారు.

**డెస్క్**

------------------------------------

**నితిస్ గడ్కరీ**

తెలంగాణ రవాణా శాఖలో ప్రవేశపెట్టిన సంస్కరణలను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రశంసించారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖకు ప్రతిస్పందిస్తూ, అవినీతి నిర్మూలనకు చెక్‌పోస్టుల రద్దు, వాహన్-సారథి పోర్టల్స్ అనుసంధానం వంటి చర్యలు అద్భుతమని కొనియాడారు.

**డెస్క్**

-----------------------------------

**పర్యటన**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామితో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, రేపు ఉదయం తుమ్మడిహెట్టి ప్రాంతంలో క్షేత్రస్థాయి పర్యటన చేయనున్నారు. ప్రాణహిత ప్రాజెక్టులో కీలకమైన తుమ్మడిహెట్టి వద్ద బరాజ్ నిర్మాణం, నీటి లభ్యత, ముంపు, సాగునీటి పారుదల వంటి అంశాలపై మంత్రులు లోతుగా సమీక్షించనున్నారు. పర్యటనలో భాగంగా మంత్రులు సంబంధిత నీటి పారుదల శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశం అవుతారు.

**డెస్క్**

----------------------------------

**రాంచందర్ రావు**

పహల్గామ్ దాడికి ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' వార్షికోత్సవాన్ని భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. కేవలం 22 నిమిషాల్లో పాక్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన ఈ ఆపరేషన్ భారత శౌర్యానికి నిదర్శనమని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కొనియాడారు.

**పీటీసీ – హైదరాబాద్**

-------------------------------

**హరీష్ రావు**

ధాన్యపు రాశులపైనే రైతులు ప్రాణాలు విడుస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ శాసన సభాపక్ష ఉప నేత హరీష్ రావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

**పీటీసీ – యాదాద్రి భువనగిరి**

------------------------------------

**జగిత్యాల**

ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అధికారులను ఆదేశించారు. జగిత్యాల జిల్లాలో పర్యటించిన ఆయన, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో కలిసి పూడూరు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

**పీటీసీ – జగిత్యాల**

---------------------------------

**మహబూబాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవి రాథోడ్ అన్నారు. ఈరోజు గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

**పీటీసీ – మహబూబాబాద్**

----------------------------

**ధాన్యం సేకరణ**

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ వేగంగా పూర్తి చేయాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ మార్కెట్ కమిటీ ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

------------------------------

**వాతావరణం**

రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు.. కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది. పలు జిల్లాలలో అక్కడక్కడా ఉరుములు మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

పీఎస్

--------------------------------

**జనగామ – జాబ్ మేళా**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రేపు హన్మకొండలో భారీ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జనగామ జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి కోదండరాములు తెలిపారు. వివిధ రంగాలకు చెందిన 50కు పైగా ప్రముఖ కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని పేర్కొన్నారు.

**పీటీసీ, జనగామ**

--------------------------------

**చైర్మన్ల కొనసాగింపు**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ లకు హైకోర్టు జారీ చేసిన ఆదేశాలతో కో-ఆపరేటివ్ ప్రత్యేక కమిషనర్ కొనసాగింపు ఉత్తర్వులను జారీ చేయగా ఆసిఫాబాద్ జిల్లా కో-ఆపరేటివ్ శాఖ అధికారి మోహన్ జిల్లాలోని 12 సొసైటీ చైర్మన్ లకు ఉత్తర్వులను అందజేశారు.

**పీటీసీ – ఆసిఫాబాద్**

------------------------------------------

**వ్యవసాయంలో నూతన టెక్నాలజీ**

వ్యవసాయంలో కొత్త టెక్నాలజీని అంది పుచ్చుకోవాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ రైతులకు సూచించారు. ఈరోజు పోతన శెట్టిపల్లిలో జరిగిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ఆయన పాల్గొని వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు.

**పీటీసీ – మెదక్**

-------------------------------------

**మోడల్ స్కూల్**

తెలంగాణ మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థుల మార్కులు, ర్యాంకులు అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులో ఉన్నాయని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు డాక్టర్ నవీన్ నికోలస్ తెలియజేశారు. ఆరు నుండి పది తరగతుల వరకు జరిగిన ప్రవేశ పరీక్షలో మొత్తం 37 వేల 216 మంది దరఖాస్తు చేయగా, 30 వేల 545 మంది పరీక్ష రాశారని వెల్లడించారు.

**డెస్క్**

----------------------------------

**తెలంగాణ - ఎస్ఐఆర్**

భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం అడిషనల్ సిఈఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశించారు. సంగారెడ్డిలో ఈరోజు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎస్ ఐ ఆర్ నమోదు ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు.

**పీటీసీ - సంగారెడ్డి**

--------------------------------------